పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

గంగాధర నెల్లూరు అక్టోబరు 19 ప్రభాతవార్త:

మండలంలోని పాచిగుంట పంచాయతీ కొండసనందూరు గ్రామానికి చెందిన పాడి రైతు తులసి ప్రసాద్‌కు చెందిన రెండుపశువులు మంగళవారం రాత్రి మండలంలో పలుచోట్ల ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సందర్భంగా పాచిగుంట కొండ సందూరు వద్ద పడ్డ పిడుగుపాటుకు మరణించిన పశువులను చూసి తులసిప్రసాద్ కుటుంబ సభ్యులు తీవ్ర మనస్తాపానికి గురైనారు. పాడిపశువులనే జీవనాధారంగా నమ్ముకుని జీవిస్తున్న మా కుటుంబం వీధిన పడినట్టు అయిందని వారు విలపించారు మండల కేంద్రంలో 72.4 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఈ నెల 25, నవంబర్ 8న అమ్మవారి ఆలయ తలుపులు మూత

తిరుచానూరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త:



ఈనెల 25వ తేదీ సూర్యగ్రహణం కారణంగా ఉదయం 8 నుండి రాత్రి 7 గంటల వరకు,అలాగే నవంబర్ 8వ తేదీ చంద్రగ్రహణం కారణంగా ఉదయం 8 నుండి రాత్రి 7 గంటల వరకు అమ్మవారి ఆలయ తలుపులు మూసి ఉంచుతారు.గ్రహణం అనంతరం ఆలయ తలుపులు తెరచి శుద్ధి,పుణ్యాహవచనం,కైంకర్యాలు చేపడతారు.కావున 25,నవంబర్ 8 తేదీలలో స్వదర్శనం,ప్రత్యేక దర్శనం,బ్రేక్ దర్శనాలతో పాలు అన్ని ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసిందని,కావున ఈ విషయాలను భక్తులు గమనించాలని ఆలయ అధికారులు తెలిపారు.

డిఇఓ కుర్చీ కోసం కుస్తీ

- కలెక్టర్‌ను కలిసి అనంతరం బాధ్యతలు స్వీకరించాలని ప్రస్తుత డిఇఓ స్పష్టీకరణ
- ఉత్తర్వులు వచ్చిన ఐదు రోజులైనా కలెక్టర్‌ను కలవని ప్రస్తుత డిఇఓ
- ఈ లోపు డిఇఓ కుర్చీపై కులం పేరుతో రగడ

ప్రభాతవార్త- చిత్తూరు

జిల్లా విద్యాశాఖ అధికారి కుర్చీ కోసం ఇద్దరు అధికారులు కుస్తీ పడుతున్నారు. విజయవాడ పాఠశాల విద్యా కమీషనర్ కార్యాలయంలో మోడల్‌స్కూల్ ఎఎంఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ పురుషోత్తం ఫుల్ అడిషన్ ఛార్జీ డిఇఓగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. డిఇఓ కుర్చీపై కన్నేసిన విద్యాశాఖ కార్యాలయ ఎడి-1 విజయేంద్రరావు విద్యాశాఖ ఉన్నత స్థాయిలో లాబియింగ్ నిర్వహించి డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం స్థానంలో ఫుల్ అడిషన్ ఛార్జీ డిఇఓగా విజయేంద్రరావును నియమిస్తూ పాఠశాల విద్యా కమీషనర్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం ఇప్పటికీ విధుల నుండి రిలీవ్ కాకపోగా మరోవైపు డిఇఓగా ఉత్తర్వులు తీసుకొని ఆ క ఉర్చీలో ఆసీనం కావడానికి విజయేంద్రరావు ప్రయత్నిస్తున్నారు. డిఇఓగా నియమితులైన విజయేంద్రరావు శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించడానికి డిఇఓ కార్యాలయం వచ్చారు. ఆ సమయంలో డిఇఓ కుర్చీలో కూర్చొని విధులు నిర్వర్తిస్తున్న శ్రీరామ్ పురుషోత్తంను కలిసి తనను పాఠశాల విద్యా కమీషనర్ డిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఈ మేరకు బాధ్యతలు స్వీకరించడానికి వచ్చానని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ప్రస్తుత డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం ముందు కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి అనంతరం వచ్చి బాధ్యతలు స్వీకరించాలని తాను బాధ్యతలు అప్పగించడానికి సిద్ధంగా వున్నారని స్పష్టం చేశారు. అయితే డిఇఓగా నియమితులైన విజయేంద్రరావు బుధవారం సాయంత్రం వరకు కలెక్టర్ హరినారాయణన్‌ను కలవలేదని తెలిసింది. మరోవైపు రెండు రోజుల నుండి డిఇఓగా నియమితులైన విజయేంద్రరావు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు మరికొంత మంది అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు కలిసి తనను విద్యాశాఖ కమీషనర్ డిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఈ మేరకు తాను డిఇఓగా బాధ్యతలు స్వీకరిస్తానని ఇందుకు మీ సహకారం కావాలని కోరారు. వారు సైతం ముందు కలెక్టర్‌ను కలిసి ఆపై వెళ్ళి బాధ్యతలు స్వీకరించాలని పేర్కొనట్లు తెలిసింది. ఈ క్రమంలో జిల్లా విద్యాశాఖపై హైకోర్టులో ఒక కేసు వాయిదా వుండటంతో ఈ వాయిదాకు జిల్లా విద్యాశాఖ అధికారి హోదాలో తప్పక హాజరు కావాల్సి వుండటంతో ప్రస్తుత డిఇఓ శ్రీరామ్ పురుషోత్తం హుటాహుటిని విజయవాడకు బయలుదేరి వెళ్ళారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ లేని సమయంలో డిఇఓ ఛాంబర్‌కు అటెండర్లు, డిఇఓ కార్యాలయ సిబ్బంది తాళం వేసి వుంచడం పరిపాటి. ఈ క్రమంలో బుధవారం డిఇఓగా నియమితులైన విజయేంద్రరావు బాధ్యతలు స్వీకరించడానికి వీలు లేకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ ఛాంబర్‌కు తాళాలు వేశారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. డిఇఓ కుర్చీపై కొంతమంది కులం ముద్ర వేసి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలపై ఇటు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే విషయంపై ఆసక్తికర చర్చ సాగుతుంది. డిఇఓ కుర్చీపై నెలకొన్న గందరగోళం గురువారం నాటికైనా స్పష్టత వస్తుందా! అని తేలాల్సి వుంది.

ద్రవిడ వర్సిటీ దేశంలోనే నెంబర్‌వన్‌గా ఎదగాలి

రాష్ట్ర మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వర్సిటీ రజతోత్సవ పుస్తకావిష్కరణ చేస్తున్న మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఐదు రాష్ట్రాలకు సంబంధించిన ద్రవిడ విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ వర్సిటీగా ఎదగాలని రాష్ట్ర మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆకాంక్షించారు. బుధవారం వర్సిటీలో నిర్వహించిన రజతోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా భాషల కోసం ద్రవిడ వర్సిటీ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ద్రవిడ వర్సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య తుమ్మల రామకృష్ణ మన ప్రాంత వాసి కావడం ఆనందంగా ఉందన్నారు. రెండు శాఖలతో ఏర్పాటైన ద్రవిడ వర్సిటీ నేడు 21శాఖలకు విస్తరించి, 27 ద్రవిడ భాషల పరిరక్షణకు కృషి చేస్తోందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందడానికి గతంలో దివంగత ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి చేశారన్నారు. నేడు సిఎం జగన్మోహన్‌రెడ్డి సహకారం అందిస్తున్నారన్నారు. వర్సిటీ విసి ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ ద్రవిడ వర్సిటీ సిల్వర్ జూబ్లీ వేడుకలు తన హయాంలో జరుగుతుం డడం సంతోషకరమన్నారు. అంతకుముందు వర్సిటీలో స్టాఫ్ క్వార్టర్స్, ఆఫీసర్స్ క్వార్టర్స్ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే వర్సిటీలో దివంగత వైఎస్ విగ్రహ ఏర్పాటు కు శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపి రెడ్డెప్ప, జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్,మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ జిఎస్ సెంధిల్ కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, ఎమ్మెల్యే వెంకటేగౌడ, రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి, రెక్టార్ ఆచార్య అనురాధ, మండల కనీ్వనర్లు రామకృష్ణ, హెచ్ఎం మురుగేష్, ఎంపిపిలు వరలక్ష్మి, అశ్విని, జడ్పీటిసి శరవణ, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, గంగమ్మగుడిఛైర్మన్ మంజునాథ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి రోజా

వడమాలపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి రోజా పేర్కొన్నారు. బుధవారం వడమాల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు తీరును తెలుసుకోవడం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వడమాల గ్రామానికి విచ్చేసిన మంత్రికి స్థానిక మహిళలు మంగళహారతులు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతి నిధులు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు, మండలస్థాయిఅధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి రోజా వడమాలపేట మండలం పూడి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.2.75 లక్షలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. నగరిలోని మంత్రి కార్యాలయంలో బుధవారం చెక్కును చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో వడమాలపేట మండలం వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఐదు టన్నుల ఉపగ్రహాలను సైతం

అలవోకగా అంతరిక్షంలోకి..

జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్‌లోని శీర్షభాగం

అంతరిక్షంలోకి ప్రవేశపెడుతున్న కెయుబాల్డ్ శాటిలైట్స్

- జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ బలం ఇది
- రాకెట్ ఎత్తు 43.4 మీటర్లు - వెడల్పు 10.4మీటర్లు : రాకెట్ మొత్తం బరువు 645 టన్నులు
- ఉపగ్రహాల సంఖ్య : 36 : ఉపగ్రహాల మొత్తం బరువు 5400 కేజీలు

శ్రీహరికోట (తడ), అక్టోబర్ 19 ప్రభాతవార్త

అంతరిక్ష పరిశోధనలో మన శాస్త్రవేత్తలు అతిపెద్ద రాకెట్ల తయారీకి శ్రీకారంచుట్టిన తర్వాత ఐదు టన్నులకు పైగా బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి అలవోకగా చేరుస్తున్నా రు. ఈ తరహా బలమైన.. బరువైన రాకెట్‌గా జీఎస్ఎల్‌వీ మార్క్3 ఇప్పటిదాకా ముందువరుసలో ఉంది. ఉపగ్రహాలను మోసుకెళ్లే వివిధరకాల రాకెట్లను ఇస్రో అభివృద్ధి చేసి ప్రయోగించిన అనం తరం జీఎస్ఎల్‌వీ మార్క్3 ఒక తిరుగులేని శక్తిగా నిలిచిపోయింది. ఈ నెల 23న తెల్లవారుజామున ప్రయోగిస్తున్న జీఎస్ఎల్‌వీ మార్క్3 ద్వారా ఐదు టన్నులకు పైగా బరువు ఉన్న 36 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. శాస్త్రవేత్తల అంచనా మేరకు లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో 10 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ ద్వారా చేర్చవచ్చు. ఆ క్రమంలోనూ ఇస్రో ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇదిలావుంటే ఈ జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ మొదటి దశలో ఒక్కొక్కటి 200 టన్నుల బరువు ఉన్న రెండు ఘన ఇంధన స్ట్రాపాన్లను కలిగి ఉంటుంది. రెండో దశలో 110 టన్నుల బరువు ఉన్న ద్రవ ఇంధన దశ కలిగి ఉంటుంది. మూడో దశలో అతి శీతల క్రయోజనిక్ ఇంధనం 25 టన్నుల బరు వు కలిగి ఉంది. ఇంత పెద్ద బరువు ఉన్న రాకెట్ కావడం వల్లనే నిటారుగా అంతరిక్ష కక్ష్యలోకి దూసుకెళ్లి ఉపగ్రహాలను క్షేమంగా విడిచిపెట్టే సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుత రాకెట్ ప్రయోగానికి 24 గంటల ముందు షార్‌లో కౌంట్‌డౌన్ మొదలుపెట్టనున్నారు. ఘన, క్రయో ఇంధనాలను ఇప్పటికే సమకూర్చి ఉన్నందున కేవలం ద్రవ ఇంధన దశను మాత్రం నింపాల్సి ఉంది. కౌంట్‌డౌన్ సమయంలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపి ఎలక్ట్రానిక్, ఇతర సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకొని రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్ ప్రయోగాన్ని జరపనున్నారు. ఎల్‌వీఎం3గా కూడా ఈ రాకెట్‌కు పేరుంది. లాంచ్ వెహికల్ మార్క్3 రాకెట్‌గా దీన్ని డిజైన్ చేసినట్లు ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-2 ప్రయోగానికి సైతం ఈ రాకెట్‌ను ఉపయోగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇది పూర్తి కమర్షియల్ ప్రయోగమని, న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ వారితో కలిసి ఇస్రో కొన్ని రాకెట్ల తయారీ, ప్రయోగాలు చేస్తుందని స్పష్టం చేశారు.

పక్కాగా పోలీసు సేవలు

తప్పుడు సమాచారం నమోదు చేస్తే పోలీసులపై చర్యలు

- అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

పాలసముద్రం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: పోలీసు సేవలను పక్కాగా ప్రజలకు అందించడానికి క్షేత్ర స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ అన్నారు. పాలసముద్రం పోలీస్ స్టేషన్‌ను బుధవారం అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులు తనిఖీ చేసి పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిఐజి విలేకరులతో మాట్లాడుతూ పాలసముద్రం పోలీస్ స్టేషన్ తమిళనాడు రాష్ట్రంకు సరిహద్దులో వుండటంతో ఇప్పటి వరకు ఏ డిఐజి స్టేషన్ తనిఖీకు రాలేదన్నారు. మారుమూల పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు పోలీసు సేవలు ఎలా అందుతున్నాయనే విషయంను పరిశీలించడానికి తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పోలీసుల పనితీరు స్వయంగా చూడాలని నిర్ణయించి ఈ మేరకు రావడం జరిగిందన్నారు. పాలసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, ఎర్రచందనం, ఇసుక అక్రమ రవాణా, గంజాయి,సారాయి తదితర కేసులు ఎక్కువగా వుండటంతో పోలీసుల పనితీరును పరిశీలించి వారికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా వుందని తెలిసిందని ఈ మేరకు కఠినంగా వ్యవహరించాలని పోలీసులను ఆదేశించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు జవాబుదారిగా వుండి వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ జగదీష్, చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఆర్ పురం ఎస్ఐ షేక్‌షావలీ, పాలసముద్రం ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

పవన్‌కళ్యాణ్ విజ్ఞతకే వదలివేస్తున్నాం

- డిప్యుటీ సిఎం నారాయణస్వామి

పెనుమూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంతో ఆయన ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఇది చూసి తట్టుకోలేక జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చెప్పు చూపించి మంత్రులను దుర్భాషలాడారని తాము అలా ప్రవర్తించమని ఇది ఆయన విజ్ఞతకే వదలివేస్తున్నామని డిప్యుటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం డిప్యుటీ సిఎం విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎప్పుడు ఏమి మాట్లాడుతారో ఎవరికి తెలియదన్నారు. అసలు ఆయనకు కాపుల పట్ల ఎలాంటి ప్రేమ, గౌరవం లేదని కాపుల కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. 45 సంవత్సరాలు పైబడిన కాపు మహిళలకు ప్రతి ఏడాది 18,500 రూపాయలు ఆర్థిక లబ్ది చేకూర్చుతున్నామని అలాగే కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాపుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. అలాగే కాపు కులంలో ఒకరికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడును కలవడంతో ప్యాకేజీని లీకేజీ చేశారని ఎందరు వచ్చినా సిఎం వైఎస్ జగన్ మళ్ళీ సిఎం అవడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్టీసీ ఉపాధ్యక్షుడు విజయానందరెడ్డి, మండల వైకాపా నాయకులు యశోదారెడ్డి, కృష్ణారెడ్డి, దూది మోహన్, కమలాకర్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐరాలలో కుంభవృష్టి

పొంగి ప్రవహిస్తున్న గార్గేయనది

-వరద నీటిలో చిక్కుకున్న ఆర్టీసి బస్సు



ఐరాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ఐరాల మండలంలో మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి 8 గంటల నుండి సుమారు మూడు గంటల పాటు కుంభవృష్టి కురిసింది. దీనితో మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్య ంగా ఐరాల సమీపంలోని గార్గేయనది వరదనీటితో ఉప్పొంగి ప్రవహిస్తోంది. రాత్రి 9 గంటల నుండే గార్గేయనది ఉధృతంగా ప్రవహించడంతో చిత్తూరు నుండి ఐరాల వెళుతున్న ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకుంది. దీనితో నీటి మధ్యలో ఆగిపోవడంతో బస్సులోని ప్రయాణీకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమీప గ్రామస్థులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్ సహాయంతో నీటి నుండి బస్సును బయటకు లాగారు. ఇదిలా వుండగా భారీ వర్షం కారణంగా మండలంలోని పలు చెరువులకు నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శివయ్యా..మాకు భద్రత ఎక్కడయ్యా..!

రెండు కార్లు అద్దాలు పగులగొట్టి దోపిడీ

భక్తిభావంతో ముల్లోకాలను ఏలే స్వయంభువు ముక్కంటీశుని సన్నిధికి వస్తే దర్శనం చేసుకుని వచ్చేలోపు రెండోగేటు, మూడోగేటు వద్ద పార్కింగ్‌లో రెండుకార్లు అద్దాలను పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు బ్యాగులను తస్కరించుకుపోయారు. రెండు పార్కింగ్ స్థలాల వద్దసెక్యూరిటీ వారిని పర్యవేక్షించే సూపర్‌వైజర్లు ఉన్నా గుర్తు తెలియని వ్యక్తులు కారు అద్దాలను పగులగొట్టి బ్యాగులను తీసుకెళ్తుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారన్నది పట్టణంలో చర్చనీయాంశమైంది. కార్‌పార్కింగ్‌కు సంబంధించి భక్తులు రూ.60లు నగదు చెల్లించినట్లు కూడా చెబుతున్నారు.

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగురాష్ట్రాలు తమిళనాడు, కర్నాటకల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈనేపథ్యంలో బుధవారం తెలంగాణాలోని రామోజీఫిలిమ్ సిటీకి సమీపంలో నివాసం ఉంటున్న చెరుకూరి వెంకటేష్‌గౌడ్ కుటుంబసభ్యులు మాధార్‌గౌడ్, సావిత్రి, పల్లవి ఇద్దరు పిల్లలతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. తిరుమలేశుని దర్శించుకుని పుట్టెంటుకలు తీసి వెళుతూ శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. మూడోగేటు పార్కింగ్‌లో కారును పార్క్ చేసి దర్శనానికి వెళ్ళారు. కార్‌నంబర్ టిఎస్.15.ఇ.0097లో వచ్చారు. పార్కింగ్‌కు రూ.60లు ఫీజు చెల్లించారు. దర్శనానికి వెళ్ళిబయటికి రాగా కారు వెనుకసీటు అద్దాలు ధ్వంసం చేసి క్యాష్‌బ్యాగ్‌ను తీసుకెళ్ళారు. అందులో బాబు ఉంగరం, నగదు ఉన్నట్లు బాదితులు తెలిపారు. ఈ మేరకు వారు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్‌కు పిర్యా దు చేశారు. కాగా రెండోగేటు వద్దకు తమిళనాడు కడలూరుకు చెం దిన వరదన్ కుటుంబసభ్యులు 8మందితో కలసి తిరుమలేశుని దర్శించుకుని మార్గమద్యలో శివయ్యను దర్శించుకోవడానికి వచ్చారు. రెండోగేటు వద్ద పార్కింగ్‌లో కార్‌పార్క్ చేసి దర్శనానికి వెళ్ళారు. వారు కార్ నంబర్ టిఎన్.15.పి.5666 నంబర్‌కారులో వచ్చారు. అయితే వారు దర్శనం చేసుకుని బయటకు వచ్చి కారు అద్దాలు పగిలి ఉండడం చూసి నిశ్చేష్టులయ్యారు. కారు అద్దాలు పగులగొట్టి హ్యాండ్‌బ్యాగ్‌ను నగదును తీసుకెళ్ళారు. అయితే అప్పటికే మూడోగేటు సంఘటనతో కలకలం చెలరేగగా సెక్యూరిటీ సిబ్బంది మేల్కొని సంఘటన బయటకు పొక్కకుండా వారికి రూ.6వేలు ఇచ్చిపంపినట్లు సమాచారం. ఈ రెండు సంఘటనలకు సంబంధించి పట్టణ సిఐ అంజూయాదవ్‌ను వివరణ కోరగా.. బుధవారం సాయంత్రం తాను స్వామిఅమ్మవార్ల దర్శనానికి వెళ్లి వస్తుంటే తెలంగాణా వాసులు వెంకటేష్‌గౌడ్ జరిగిన సంఘటనను వివరించారని, అయితే దేవస్థానం నుంచి పిర్యాదు వస్తే పరిశీలిస్తామని వివరించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే శ్రమదానం

కుప్పంరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక ఎంఎఫ్సి జూనియర్ కాలేజ్ ఫస్టియర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం కొత్తపేట మార్కెట్ యార్డులో శ్రమదానం చేశారు. ఈసందర్భంగా యార్డు పరిసరాలను శుభ్రం చేశారు. విద్యార్థులకు వ్యాపారవేత్త షాదుల్లా, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నేత మునెప్ప గ్లౌజులు పంపిణీ చేశారు.

ద్రవిడ వర్సిటీలో తెలుగుదేశం నేతల ర్యాలీ

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీ ఏర్పాటుకు పునాది వేసిన దివంగత సిఎం ఎన్టీఆర్ చిత్రపటంతో వర్సిటీ ప్రాంగణంలో తెలుగుదేశం నేతలు, యువత నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎ ఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు మణి మాట్లాడుతూ ద్రవిడ వర్సిటీ రజతోత్సవ వేడుకల సందర్భంగా వర్సిటీ ముద్రించిన ఆహ్వానపత్రాల్లో ఎన్టీఆర్పేరు,ఫోటోలేకపోవడందారుణమన్నారు.వర్సిటీస్థాపించినవ్యక్తినే మరచిపోవడం బాధాకరమన్నారు. ఇది తెలుగుప్రజలనే కాక ద్రవిడు లను సైతం బాధిస్తోందన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఉపకులపతిఆచార్యరామకృష్ణకుఅంద జేశారు. కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు మురళి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రనేతమునెప్ప, వెంకటరమణ, సంతోష్, సుమన్, ఐటిడిపి రాజేం ద్ర, బాలాజీ, కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్,దివాకర్,బాలు, సుబ్బు, గిరి, రోహిత్, సంతోష్, నరేష్, వినోద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక

కుప్పంరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అండర్ -14, అండర్ -17 స్కూల్ గేమ్స్ జట్లను ఎంఇఒ మహబూబ్ బాషా అధ్వర్యంలో ఎంపిక చేశారు. త్రోబాల్, కబడ్డీ పోటీలకు సంబంధించి జట్లను ఎంపిక చేశారు. వీరు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. సుమారు 250మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పిఇటిలు, పిడిలు ఎర్రమరావు, శేఖర్, హరికృష్ణ, సతీష్, మహేష్బాబు, వినోద్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు. **శాంతిపురం :** శాంతిపురం మండల పరిధిలో స్కూల్ గేమ్స్ జట్ల ఎంపికను నిర్వహిస్తున్నారు. అండర్ -14, అండర్ -17 విభాగాల్లో జట్లను ఎంపిక చేస్తున్నారు. బుధవారం వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పిడిలు లోకేష్, మురళీధర్, శోభన్బాబు, సురేంద్రబాబు, ఉమాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై కెడిసి విద్యార్థుల అవగాహన ర్యాలీ

కుప్పంరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

క్లీన్ ఇండియా 2.0కార్యక్రమంలో భాగంగా కుప్పం డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు బుధవారం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీని లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించారు. కుప్పం ఏరియా ఆస్పత్రి, బస్టాండు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ప్లాస్టిక్ సేకరించి మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు. విద్యార్థులను కమీషనర్ రవిరెడ్డి అభినందించారు.కాలేజ్ ఛైర్ పర్సన్ శాంత నాగరాజ్ మాట్లాడుతూ ఇలాంటి నిర్వహణలో తమ విద్యాసంస్థలు ఎప్పుడూముందుంటాయన్నారు.కార్యక్రమంలోప్రిన్సిపాల్సుధారాణి,అధ్యాపకులు పాల్గొన్నారు.

హైస్కూల్కు పూర్వ విద్యార్థుల వితరణ

పెద్దపంజాణి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని కరసనపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థి డా॥ రెడ్డెప్పరెడ్డి, ఉమాదేవి దంపతులు 1.50లక్షల విలువ చేసే బాస్కెట్ బాల్ కోర్టును నిర్మించి బుధవారం ప్రారంభించారు. రెడ్డివారి రవిశంకర్రెడ్డి సోదరులు, సర్పంచ్ శిరీషా నాగశంకర్ ండ్లిలు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు స్కాలర్షిప్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం

రామకుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర అటవీ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బుధవారం రాజుపేట రోడ్లో వైకాపా నేతలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మండలంలో నెలకొన్న సమస్యలనే నేతలు మంత్రి దృష్టికితీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపిపి సుబ్రమణ్యం,జడ్పీటిసినితిన్రెడ్డి, మండల కన్వీనర్బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు కేశవరెడ్డి, యశ్వంత్రెడ్డి, అప్పి, మంజునాథరెడ్డి, కృష్ణ ప్రసాద్, నారాయణస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

వెదురుకుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

నాటు సారా తయారు చేసి, విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఎస్ఈబి జాయింట్ కమిషనర్ నాగమణి హెచ్చరించారు. మండలంలోని యనమలయంద గ్రామంలో బుధవారం పరివర్తిన కార్యక్రమంలో భాగంగా నాటు సారా తయారీ నిషేదంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటు సారాతయారు చేయడం, విక్రయించడంను రాష్ట్ర ప్రభుత్వం నిషేదిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందని ప్రజలు గుర్తించి ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టంను అతిక్రమించకుండా గౌరవించాలన్నారు. సారా తయారు చేయడం, విక్రయించడం వల్ల సేవించిన వారి ఆరోగ్యం దెబ్బతిని మృత్యువాత పడటం వల్ల వారి కుటుంబాలు వీధిన పడి అన్నివిధాల చితికిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ ఆయేషా బేగం, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

అంజుమన్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా సలీం,ఇబ్రహీంలు

పుంగనూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :

మండల,పట్టణ ప్రాంతాల అంజుమన్ కమిటీ కార్యవర్గ ఎన్నికలు ఓటింగ్ పద్ధతిలో జరిగాయి. పట్టణ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన 66 మసీదులకు చెందిన ముతవల్లీలు ఓటర్లుగా పాల్గొన్నారు. ఇందులో అధ్యక్షుడుగా ఎంఎస్ సలీం,ఎస్.ఇబ్రహీంలు మెజార్టీ ఓట్లతోవిజయంసాధించారు.స్థానికముస్లిమైనార్టీమతపెద్దల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలలో అధ్యక్ష,కార్యదర్శులకు 43 మంది ముతవలీలు ఓట్లు వేయడంతో వారిని నేతలుగా ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు. ఈసందర్భంగా సలీం, ఇబ్రహీంలు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి బాసటగా ఉండేందుకు ఏర్పడిన అంజుమన్ కమిటీ ద్వారా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపిలు మిథున్రెడ్డి,ఎన్.రెడ్డెప్ప, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిల సహకారంతో పాటూ పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్,రాష్ట్రజానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం,ఛైర్మన్ అలీం,మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపిపి భాస్కరరెడ్డి, జడ్పీటిసి జ్ఞానప్రసన్న చంద్రారెడ్డియాదవ్లతో పాటూ ముస్లింమత పెద్దల సూచనలతో అంజుమన్ సేవాకార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. కాగా వీరిని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

సేవాకార్యక్రమాలు విస్తృతం చేస్తాం : వేణుగోపాల్రెడ్డి

పుంగనూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :

తమ ట్రస్టుద్వారా పట్టణ,మండల ప్రాంతాలలో మరింతగా సేవాకార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎన్వీఆర్ ట్రస్టు నిర్వాహకుడు వేణుగోపాల్రెడ్డి ప్రకటించారు. ఈమేరకు ఆయన నివాసం వద్ద పలు ఆలయాలు,మసీదులు,వివాహాలకు వితరణ కార్యక్రమం జరిగింది. పెద్దపంజాణి మండలం చదల గ్రామానికి చెందిన అంజనేయస్వామి ఆలయానికి రూ.25వేలు, చిన్నకొండచారాల రామాలయానికి రూ.10వేలు, పాలెంపల్లి మసీదుప్రహరీకు రూ.10వేలు,చౌడేపల్లి తిరుమణపల్లి గంగమ్మ ఆలయానికి రూ.10వేలు, లద్దిగంలోని మైనార్టీ కుటుంబవివాహానికి రూ.10వేలు ఆర్థికసాయాన్నిఅందించారు.కార్యక్రమంలోట్రస్టు కార్యదర్శి శివకుమార్తో పాటూ సభ్యులు పాల్గొన్నారు.

కుప్పంలో వైకాపా నేతలచే పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను కుప్పంలో ఎఎంసి ఛైర్మన్విద్యాసాగర్,మున్సిపల్వైస్ఛైర్మన్మునస్వామిల అధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా నేతలనుకొడకల్లారా..చెప్పులతోకొడతా అంటూ సినిమా డైలాగులు మాట్లాడిన పవన్ కళ్యాణ్ పిచ్చి పట్టిన వ్యక్తిగా వ్యవహరించి ప్రసంగించడం దారుణమన్నారు. ఏ రాజకీయ నేత కూడా ఇలాంటి పరుష పదజాలాన్ని ఇంతవరకు వాడలేదన్నారు. రాష్ట్రంలో అశాంతి రెచ్చగొట్టేందుకే పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. తమ నేతలను చెప్పులతో కొడతామన్నందుకు తామే అతని బొమ్మకు చెప్పులతో కొడతామని చెప్పులతో దిష్టిబొమ్మను కొట్టి దగ్ధం చేశారు. కార్యక్రమంలో పలువురు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులో పడి యువకుడు మృతి

కుప్పంరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కుప్పం పట్టణం పాతపేట వద్ద గల చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. గుడుపల్లె మండలం బందార్లపల్లికి చెందిన కృష్ణమూర్తి (25) అనే యువకుడు మంగళవారం రా త్రి చెరువులో పడిపోయాడు. వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అందించగా ఫైర్ అధికారి ప్రవీణ్కుమార్ తన సిబ్బందితో చెరువులో గాలించి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

చిత్తూరురూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ను జనవిజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సుధాకర్ పిసిఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్సు సదస్సు కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి చంద్రశేఖర్ చేత బుధవారం ఆవిష్కరించారు.ఈ నెల 28న పాఠశాల స్థాయిలో ఈనెల 28న మండల స్థాయిలో. నవంబర్ 18న జిల్లా స్థాయిలో,డిసెంబర్16,17వ తేదిల్లో,జనవరి 7,8 తేదిల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సైన్స్ అధికారి రమణ, ఆప్ కాస్ట్ కోఆర్డినేటర్ మోహన్రామ్, అకాడమిక్ కోఆర్డినేటర్ పురుషోత్తం, జనవిజ్ఞాన వేదిక సభ్యులు విజయకుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కె విద్యార్థులచే క్లీన్ఇండియా క్యాంపైన్ 2.0

చిత్తూరురూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:

స్థానిక రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ, జూనియర్, డిగ్రీ కళాశాల నందు కేంద్రప్రభుత్వ పిలుపుమేరకు క్లీన్ ఇండియా క్యాంపైన్ 2.0ను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్బాబు తెలిపారు. బస్టాండు, రైల్వేస్టేషన్, మార్కెట్ తదితర ప్రాంతాల్లో వాలంటీర్లు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నూతన భారతదేశ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి వై.మునిరత్నం, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పలమనేరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన పలమనేరులో బుధవారం చోటు చేసుకుంది. పట్టణ సమీపంలోని నాగ మంగళం వద్ద ఓ ఆటోను టెంపో ఢీకొంది.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న మారెడ్డిపల్లె అంగన్వాడీ టీచర్ స్వర్ణాంబ (54) కాలుకు తీవ్రగాయాలుకాగా, మునిరాజు(30) గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు పలమనేరు ప్రభుత్వం ఆసుపత్రి చేర్చగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛభారత్పై యువతకు సామాజిక స్ఫూర్తి రావాలి

పలమనేరు,అక్టోబర్ 19 ప్రభాతవార్త:

స్వచ్ఛభారత్పై యువతకు సామాజిక స్ఫూర్తి రావాలని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ రాష్ట్ర సంచాలకులు విజయ రావు పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇండియా క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండేలా యువత వ్యవహరించాలని కోరారు.ప్రాంతీయ గణాంకాధికారి ఎంసీ బాబురెడ్డి మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వ్యాప్తంగా క్లీన్ ఇండియా ఉద్యమం నెహ్రూ యువ కార్యకర్తల సాయంతో విజయవంతంగా చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంజీవిని యూత్ అసోషియోషన్ అధ్యక్షులు ఉమామహేష్,జాతీయ యువ కార్యకర్తలు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నివాసాల గురించి విచారణ

సదుం, అక్టోబరు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరగమంద పంచాయతీ కొత్తవడ్డిపల్లెలో దాదాపు16కుటుంబాలుతాముఉంటున్న స్థలాలకు నివేశ పట్టాలు ఇవ్వాలని ఇటీవల రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాఖ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డికివినతిపత్రం ఇచ్చారు.దీనిపై బుధవారం ఎంపీపీఎల్లప్ప,జడ్పీటీసీసోమశేఖరరెడ్డి,మంత్రిపిఏ మురళీకృషా ండ్లిలు కలిసి వారి వద్దకు వెళ్లారు. విచారణ జరిపారు. వారు ఉంటున్న ఇళ్లు దేవాదాయశాఖ పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. పూర్వీకుల నుంచి నివాసం ఉంటున్నందున వారు తమకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి వెంకటరమణ, ఎంపీటీసీ మల్లికార్జున, సర్వేయర్ ఉమాశంకర్, ఆర్ఐ ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి లోకేష్, వీఆర్వో చలపతి, గ్రామ సర్వేయర్ నేతాజీ, గణేష్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు చిన్నపిల్లల డాక్టర్

పుంగనూరు,అక్టోబరు 19 ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు వారంలో మూడురోజుల పాటూ చిన్నపిల్లల డాక్టర్ అందుబాటులోనికి వచ్చారు. పలమనేరు వైద్యశాల నుంచి డాక్టర్ భరత్ డెప్యూటేషన్పై బుధవారం సేవలను ప్రారంభించారు. మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలమేరకు డిఎంహెచ్ఓ డాక్టర్ భరత్ను నియమించారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

ఏడాదిన్నరగా నిలిచిన సరఫరా

కోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతుందన్న విమర్శలు ఉన్నాయి. పిల్లలకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తితే ప్రాథమిక చికిత్స అందించేందుకు గతంలో అంగన్వాడీ కేంద్రాలకు ప్రథమ చికిత్స కిట్లు అందజేసేవారు. అయితే ఏడాదిన్నర కాలంగా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు ఆ కిట్లు సరఫరా చేయడం లేదు. పట్టణాలు, గ్రామాల్లో కాలానుగుణంగా వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో చిన్నారులు అస్వస్థతకు గురయ్యే అవకాశం లేకపోలేదు. దీర్ఘకాలంగా ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర సమయంలో అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా ఒక్క దగ్గు సిరప్ కూడా లేదు. గతంలో ఐసీడీఎస్ ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రథమ చికిత్స కిట్లను, కొన్ని రకాల మాత్రలు, దగ్గు సిరప్, దూది, స్పిరిట్ వంటివి అందజేసేది. పిల్లలకు జలుబు, దగ్గు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి వంటి సమస్యలు తలెత్తితే వీటిని వినియోగించేవారు. ప్రస్తుతం ఇవి అందుబాటులో లేకపోవడంతో కొన్ని సందర్భాలలో తామే తీసుకొస్తున్నామని కార్యకర్తలు చెప్తున్నారు. అన్ని ప్రాంతాల్లోనూ జ్వరాలు వ్యాపిస్తున్న నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు ప్రథమ చికిత్స కిట్లు అందజేయాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచుల నిరసన

సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని వివిధ పంచాయతీలకు చెందన సర్పంచులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. తమకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంటు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించడం సమంజసంగా లేదని వారు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థికంగా ఎంతో నష్టపోయామని, అభివృద్ధి పనులు కూడా చేయడం లేదని, ఇటువంటి పరిస్థితుల్లో కరెంటు బిల్లులు చెల్లించాలని ఆదేశించడం సమంజసంగా లేదని వారు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో ప్రమీలరాణికి వారు వినతిపత్రం అందజేశారు.

నేడు సబ్ స్టేషన్లో వాహనాల బహిరంగ వేలం

వాకాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

వాకాడు సబ్ స్టేషన్ కార్యాలయంలోని గురువారం బహిరంగ వాహనాల వేలం జరుగుతుందని బుధవారం ఆ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. ఈ బహిరంగ వేలానికి సంబంధించిన శాఖ అధికారులు సమక్షంలోవేలం జరుగుతుందని ఆమె తెలిపారు. వేలంకు పాల్గొనేవారు దరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. ఏపీ 26 టిఏ 4368 నెంబర్ గల ఆటో ప్రభుత్వం నిర్ణయించిన ధర 55 వేల రూపాయిలు, ఏపీ 26 బిఎఫ్ 0195 నెంబర్ గల పల్సర్ బైక్ ప్రభుత్వం నిర్ణయించిన ధరల 28000రూపాయిలు ఈ రెండు పట్టుబడిన వాహనాలు వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అయుష్మాన్ భారత్ సర్వే పారదర్శకంగా ఉండాలి

కోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ సర్వే పారదర్శకంగా ఉండాలని డీఎల్డీఓ వాణి కోరారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఈ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు 668 మందిని సర్వే పూర్తి చేయడం జరిగిందర్నారు. ఎవరికి ఆరోగ్యం సక్రమంగా లేదో వారి డేటా అంతా ఉంటుందని చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో భవాని, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

తొణుకుమాలలో గడప గడపకు మన ప్రభుత్వం

చిల్లకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని తొణుకుమాల గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో గూడూరు నియోజవకర్గ ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడంతో సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కార మార్గం చూపుతామని వారు అన్నారు. కార్య క్రమంలో జడ్పిటిసి మన్నెం శ్రీనయ్య, ఎంపిడిఒ డి విష్ణు చిరంజీవి, తహసిల్దారు జి స్వర్ణ, ఎంపిటి ఎల్లసిరి జానకిరాం, మండల కన్వీనర్ అన్నం రెడ్డి పరంధామరెడ్డి సర ్పంచ్ త్రివిక్రమ్ భూపతి, సిఐ దశరథరామారావు, ఎస్ఐ బి గోపాల్, పంచాయితీ కార్యదర్శరాజశేఖర్రెడ్డి, సచివాలయ సిబ్బంది వాలింటర్లు ,నాయకులు బాస్కర్ , పాల్గొన్నారు.

సర్పంచ్లమా.. ఉత్సవ విగ్రహాలమా..!

- మండల మీట్లో సర్పంచుల ఆక్రోశం

సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

విధుల్లేవు, నిధుల్లేవు.. కేవలం సర్పంచ్ పదవులు అలంకారప్రాయంగా మారాయి. మేము సర్పంచులమా, ఉత్సవ విగ్రహాలమా అంటూ సర్పంచులు గళమెత్తారు. బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల తరపున ఉగ్గుముడి సర్పంచ్ తాటిపర్తి శ్రీనివాసులురెడ్డి ఆక్రోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ పదవి చేపట్టి 20 నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి పనులు గ్రామాల్లో చేయలేదని, అప్పులు చేసి పంచాయతీల్లో పనులు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచుల అకౌంట్లో జమకావడంతో ఆ నిధులను పంచాయతీల కరెంటు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడాన్ని నిరసిస్తున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము కరెంటు బిల్లులు కట్టేది లేదని పేర్కొన్నారు. అనంతరం ఈ విషయమై ఎంపీపీ అల్లూరు అనిల్కుమార్రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఇందుకు స్పందించిన అన్కుమార్రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అనిల్కుమార్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని సూచించారు. మంచినీరు అందిస్తున్న బోర్లను పంచాయతీ పరిధిలో ఉన్న వాటిని తక్షణమే మరమ్మతులు చేసేందుకు మండలం తరపున మెకానిక్ను నియమించాలనిపలువురుసర్పంచులుకోరారుసుగ్గుపల్లి తదితర ప్రాంతాలకు ఆర్టీసీబస్సులు రావడం లేదని, ఇలుపూరు చెరువు అభివృద్ధికి నిధులు మంజూరైనాపనులుచేసేందుకుకరెంటు స్తంభాలు ఉండటంతో పనులు జరగలేదని మంగానెల్లూరు సుధాకర్ చెప్పారు. తూర్పుపల్లెల్లో ఉన్న దొరువుల్లోప్రజలదాహార్తి తీర్చేందుకు మంచినీటి వనరులైన దొరువుల్లో పూడిక తీసేందుకు అనుమతిం చాలనిఅటవీశాఖ అధికారులకు మండలసమావేశంతరపున అనిల్కుమా ర్రెడ్డివిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమావేశానికి జడ్పీటీసీని ఆహ్వా నించకపోవడంతో సమావేశంలో చర్చకు వచ్చింది. జడ్పీటీసీకి ప్రత్యేక గదిని కేటాయిస్తామని చెప్పినప్పటికీ, ఇంతవరకు గదిని ఏర్పాటు చేయలేదని ఆమె కుసంబంధించినవ్యక్తిమండలసమావేశంలో నిలదీశా రు. సమావేశానికి హాజరుకావాలనిఎంపీడీవోస్వయంగాజడ్పీటీసీసుప్రియను ఆహ్వానించలేదనిఆయనవాపోయారు.ఇందుకుస్పందించినఎంపీపీఅనిల్కుమార్రెడ్డి ఎంపీడీవో ప్రమీలారాణిని ఇటువంటి పొరపాట్లు జరగకుండా సముచిత స్థానం జడ్పీటీసీకి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్రవికుమార్,ఆత్మచైర్మన్ మందా దేవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

తడలో విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

తడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తడ మండలంలో 3 నుంచి 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమా లు నిర్వహిస్తున్నారు. టీచింగ్ ఎట్ రైట్ లెవల్ అనే పేరుతో ఈ నెల 17 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. నాలుగు రోజుల శిక్షణ కార్యక్ర

పాడి రైతుల సంక్షేమానికే పాలన వెల్లువ

- తిరుపతి డీఆర్ డీఏ పీడీ జ్యోతి

పుత్తూరురూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:
పాడి రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాల వెల్లువ పథకాన్ని తీసుకొచ్చిందని ఎలాంటి దళారులు లేకుండా నేరుగా పాలు సరఫరా చేసే రైతుల ఖాతాలకే నగదు జమ ఎలా తీసుకొచ్చారని పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలని తిరుపతి డీఆర్ డీఏ పీడీ జ్యోతి అన్నారు. బుధవారం పుత్తూరులోని వెలుగు కార్యాలయ సమావేశ భవనంలో పాల వెల్లువ పథకంపైఎంపీపీమునివేలుఅధ్యక్షతనశిక్షణకార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని మూడు మండలాలను మొదటి విడతగా ఎంపిక చేసి వంద గ్రామాల్లో పథకానికిప్రభుత్వంశ్రీకారంచుడుతోందన్నారు. అమూల్‌వారి సహకారంతో పాడి రైతుల నుంచి పాలను సేకరించడం వారికి సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటా మని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, ఏపీఎం డి.వి.సుబ్బారెడ్డి, జిల్లా కమాండ్ కంట్రోల్‌భార్గవ్, రూట్‌ఆఫీసర్‌సురేష్, వెటర్నరీ డాక్టర్‌శ్రీదేవి, డెయిరీ ఏటీఎంశ్రీహరి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నాయకత్వానికి ఉపాధ్యాయుల సమస్యలు

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర స్థాయి నాయకత్వానికి సమస్యలను గురించి వివరించి పరిష్కారదిశగా అడుగులు వేస్తామని తిరుపతి జిల్లా వైఎస్ఆర్‌టీచర్స్ ఫెడరేషన్‌అధ్యక్షురాలుమద్దెలమునిశారదతెలిపారు. బుధవారం ఆమె శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి ఉన్నత పాఠశాల, పెద్దకన్నలి ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయ మిత్రులతో మాట్లాడారు. అనంతరం కెవిబిపురం మండలంలోని ఎంఆర్‌సిని సందర్శించి అక్కడి ఉపాధ్యాయులతో మాట్లాడి సలహాలు సూచనలు తీసుకుని రాగిగుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతోచర్చించారు. ఇకశ్రీకాళహస్తిపట్టణంలోనిబాబుఅగ్రహారంమున్సిపల్‌ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతోపరిచయకార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలను రాష్ట్రస్థాయి నాయకుల దృష్టికితీసుకెళ్ళిపరిష్కరిస్తామనిహామీఇచ్చారు. కార్యక్రమంలోఎంఈవోభారతీ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..సిఐ

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

సైబర్ నేరాలపై గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ ఎన్.విక్రమ్ అన్నారు. బుధవారం తొట్టం బేడు ఎస్ఐ రాఘవేంద్రతో కలసి మండలంలోని శివనాథపాళెంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, లైసెన్సులు, ద్విచక్రవాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, పొరవివాదాలు, రుణయాప్‌లును కవర్ చేసే సైబర్ నేరాలు, దిశయాప్, డయల్-100 తదితర వాటి గురించి వివరించారు. ఎవరైనా వ్యక్తులు పోన్‌చేసి ఆధార్‌కార్డు నంబర్, పోన్‌నంబర్‌కు వచ్చే ఓటిపి చెప్పమంటే అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేంద్రతో పాటు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులను దగా చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

వడమాలపేట, అక్టోబరు 19 ప్రభాతవార్త:
రైతు భరోసా, ధాన్యం కొనుగోలు వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ ఆరోపించారు. బుధవారం వడమాలపేట మండలం కల్లూరు గ్రామంలో మీ కోసం మీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం అన్నదాత, సుఖీభవ, పథకాల కింద ఇచ్చిన రూ.15 వేలు సాయం కంటే ఈ ప్రభుత్వం తక్కువ ఇస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యమంత్రి ఉత్తుత్తి బటన్ నొక్కి కేంద్రం ఇచ్చే నిధులు బ్యాంకు ఖాతాల్లో వేస్తూ తనే ఇస్తున్నట్లు రైతులను దగా చేస్తున్నారన్నారు. తండ్రి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ప్రకటిస్తే తనయుడు వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతు మెడకు ఉరితాళ్లు సిద్ధం చేస్తున్నారని విమర్శించారు.

మండలంలో ప్రారంభమైన డ్రోన్ సర్వే

సత్యవేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

మండలంలో డ్రోన్ సర్వే జోరుగా కొనసాగుతోందని మండల సర్వేయర్ సాయికుమార్ ఒక ప్రకటనలో బుధవారం తెలియజేశారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ జగన్నన శాశ్వత భూహక్కు-భూరక్షణ పథకంలో భాగంగా ఇప్పటి వరకు మండలంలో కాదిరి వేడు, చెన్నేరి, దాసుకుప్పం, ఆంబాకం, సిరనంబూదూరు, మదనంజేరి తొండుగుళి, పుదుకుప్పం గ్రామాల్లో డ్రోన్ సర్వే చేయడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల్లోనూ విడత వారీగా ఈ డ్రోన్ సర్వే కొనసాగుతుందన్నారు. సర్వేలో సర్వేయర్లు ఏలుమలై, గిరి, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

రేణిగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త:

రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్టోబరు 17వ తేదీ నుంచి 21 వరకు నాలుగు రోజులు మండలంలోని ఉపాధ్యాయులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో టీచింగ్ ఆఫ్‌ద రైట్ లెవెల్స్ స్పెల్‌పన్ తరగతులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్య విద్యార్థుల అర్థమయ్యేలా బోధించాలన్నారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పరిశీలించారు. ఆయనతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఇందిరాదేవి ఉన్నారు.

టిటిడి ఎంప్లాయిస్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా చీర్ల కిరణ్!

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:
తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఎన్నికల అధికారి ద్వారా బుధవారం టిటిడి ఎంప్లాయిస్ బ్యాంక్ ప్రెసిడెంట్‌గా తనను ఎన్నుకోవడం జరిగిందని చీర్ల కిరణ్ తెలిపారు. తనను ఆశీర్వదించిన తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఉన్నతాధికారులు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషుల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాని కిరణ్ అన్నారు.

లింగేశ్వర్‌నగర్‌లో పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు, క్రాకర్స్ పంపిణీ

తిరుపతిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ లింగేశ్వర్‌నగర్‌లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా పంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య సిబ్బందికికొత్తబట్టలు, స్వీట్స్, సబ్బులు పంపిణి చేసారు. ఈ గ్రామ సర్పంచ్ ముసుగు కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో దీపావళి పండగను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తాతిరెడ్డి శ్రీరాములరెడ్డి, కార్యదర్శి రాజేష్, సాయిరాయల్, శరత్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పిఆర్‌ఓకు గాయాలు

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో పిఆర్‌ఓగా పనిచేస్తున్న కిషోర్‌రెడ్డి ఏర్పేడు మండలం మేర్లపాక సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైనట్లు సమాచారం. కాణిపాకం నుంచి ఇటీవల ఇక్కడకు బదిలీపై వచ్చిన కిషోర్‌రెడ్డి బుధవారం తన మోటార్‌సైకిల్‌పై విధినిర్వహణకు వస్తున్నారు. మేర్లపాక దాటగానే ల్యాంకో సమీపంలో రోడ్డుకు అడ్డంగా కుక్కఅడ్డురావడంతో మోటార్‌సైకిల్ అదుపుతప్పి అదృష్టవశాత్తు తృటిలో లారీ ప్రమాదం తప్పింది. తీవ్రగాయాలకు గురైన కిషోర్‌రెడ్డి సమాచారం తెలిసిన వెంటనే ఆలయంలోపనిచేసే సహాయకుడు బాలాజీ ఆయన్ను శ్రీకాళహస్తిలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం ఆయన్ను ఆయన స్వస్థలమైన చిత్తూరుకు తరలించారు.

సీజనల్ వ్యాధులపై డిఎంహెచ్‌ఓ ప్రజలకు అవగాహన

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త
తిరుపతి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్‌శ్రీహరి ఆదేశాల మేరకు తిరుపతి డిప్యుటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ సుధారాణి ఆధ్వర్యంలో కోవనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యాధికారిణి డాక్టర్ శ్రీలత మరియు సిబ్బందితో కలసి అంజూరు ఎస్టీ కాలనీలో ఒకరిద్దరు జ్వరాల బారిన పడినట్లు తెలియడంతో ఇంటింటికి పర్యటిస్తూ సీజనల్ వ్యాధులపై ఆమె అవగాహన కల్పించారు. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం జరిగే డ్రైడే డ్రైడేలో గ్రామస్థులు అందరు పాల్గొని దోమల ద్వారా వృద్ధి చెందే పరిస్థితులను నిర్మూలించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అంజూరు సచివాలయ సిబ్బందికి గ్రామాల్లో ప్రజారోగ్యం మెరుగుపడాలంటే శుభ్రమైన పరిస్థితుల గురించి శ్రద్ధగా అందరు పనిచేయాల్సిన అవసరం ఉందని డిప్యుటీ డిఎంహెచ్‌ఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఎన్ఎం సుశీల, ఎంల్‌హెచ్‌పి వరలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు పాల్గొన్నారు.

ఆటోల వాళ్ళు నిబంధనల ప్రకారం నడుచుకుంటే మా సహకారం:

పోలీసు, ఎంవిఐ అధికారులు
శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆటోల వాళ్ళు నిబంధనల ప్రకారం నడుచుకుంటూ శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయటానికి సహకరిస్తే పోలీసు, ఆర్టీఐ శాఖల సహకారం పూర్తిగా ఉంటుందని శ్రీకాళహస్తి డివైయస్‌పి విశ్వనాధం, ఎంవిఐ డాక్టర్ దామోదర్‌నాయుడు భరోసా ఇచ్చారు. బుధవారం పట్టణంలోని రోటరీ క్లబ్‌లో సిఐటియు అనుబంధ కమిటి తిరుపతి జిల్లా ఆటో కార్మికుల సదస్సుకు వారిద్దరు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఆటోవాల వృత్తి పవిత్రమైనదని, ఆదర్శనీయమని వివరించారు. ఆటోల వాళ్ళనిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటే రెండు శాఖలు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా ఎక్కడైనా రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారిపట్ల దయతో మానవత్వంతో వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. అలాంటి వారికి 'గుడ్ సమరిటన్'చట్టం సహకరిస్తుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ స్వయంశక్తితో ఎదుగుతున్న ఆటోల వాలాలను ఫైన్‌ల భారం బాధిస్తుందన్నారు. ట్రాఫిక్ నిబంధనల పేరిట పోలీసులు ఆటోవాలాలకు తెలియకుండానే ఈ చాలన పేరిట ఫైన్లు వేస్తున్నారని వాపోయారు.

నూతన కమిటి: ఈ సమావేశంలో ఆటో డ్రైవర్ల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వారిష్, కన్వీనర్‌గా కుమార్, సభ్యులుగా కుప్పన్, సుబ్రమణ్యం, ఉస్మాన్ బాషా, సురేష్, దుర్గా, అన్వర్‌బాషా, ప్రేమ్‌కుమార్, గోవింద్, రమేష్, ఎన్నికయ్యారు. నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, మునిరాజా, మురళి, సుధా, వేలివేంద్రం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం పన్ను వసూళ్ళకు చొరవ చూపండి:

కమిషనర్ బాలాజీనాయక్
శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

నవంబర్ వచ్చేస్తుంది. వర్షాకాలం ప్రారంభం కాబోతుంది. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే నిధులు కావాలి. ప్రభుత్వం అందించే ఆర్థిక సంఘ నిధులతో వారు చెప్పిన పనులనే చేపట్టాలి. కాబట్టి వార్డుల్లో చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలంటే నిధులు అవసరం కాబట్టి ముందస్తు పన్ను వసూళ్ళకుసిబ్బంది చొరవచూపాలనికమిషనర్‌బాలాజినాయక్‌పిలుపు నిచ్చారు. ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని రెవెన్యూ విభాగంతో మంతనాలు జరిపారు. దీర్ఘకాలంగా పన్ను చెల్లించకుండా జాప్యం చేస్తున్న బడాబాబుల వద్దకు వెళ్ళటానికి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

నూరు శాతం పన్ను వసూళ్ళు చేయాలి: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో నూరుశాతం పన్ను వసూళ్ళకు ప్రతి ఒక్క ఉద్యోగి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ పిలుపు నిచ్చారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ పన్నులు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్నులు వసూళ్ళలో మున్సిపల్ సిబ్బందికి సచివాలయ సిబ్బంది సహకరించాలని సమన్వయంతో పని చేస్తే సాధించలేదనిది ఏదీ ఉండదని సూచించారు. ఎవరైతే నీటి పన్నులు కట్టలేదో అలాంటి వారి కొళాయిలను డిస్‌కనెక్టు చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి సూచించారు. అధిక పన్నులు చెల్లించాల్సిన వారికి సంబంధించి మున్సిపల్ రెవెన్యూ, సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్లాని సూచించారు. పన్నులు వసూలుచేసుకొని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. అయితే ఇంజనీరింగ్ అధికారులు వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని వేగవంతంగా పూర్తి చేయుటకు కాంట్రాక్టర్లతో చర్చించాలన్నారు. వర్షాకాలం వస్తుంది కాబట్టి పనులు వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ బాలాజినా యక్ సూచించారు.

శరవేగంగా ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాళహస్తి మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అక్కుర్తి, వెలంపాడు, ముచ్చివోలు తతితర పాఠశాలలో ఉపాధ్యాయులు ఏపిటిఎఫ్ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు బి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించడంలో ఎన్నడూ ముందంజలో ఉంటుందన్నారు. రానున్న ఎంఎల్‌సి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ స్థానానికి ఏపిటిఎఫ్ బలపరచిన ఎల్‌జి రమణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బాలసుబ్రమణ్యం, రాష్ట్ర మాజీ ఆడిట్ కమిటీ సభ్యులు జి.సుధాకర్, సీనియర్ కార్యకర్తలు ఎంకె.ప్రసాద్, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

చేయి చేయి కలిపారు..పచ్చని మొక్కలు నాటారు

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పచ్చని చెట్లతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ మరియు చాగణం లలిత మ్మ భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు సంయుక్తంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం మొక్కలను నాటారు. గ్రామస్తులతో పాటు స్పందన సేవాసంస్థ, ట్రస్టు సభ్యులు చేయి చేయి కలిపి పూడి మార్గం పెన్నలపాడు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా తురాయి, మద్దినేరేడు వంటి పలు రకాల మొక్కలను సుమారు 500వరకు నాటారు. అనంతరం గ్రామం నుంచి స్మశానవాటికకు వెళ్ళే దారిలో కూడా మొక్కలను నాటారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో దేవాదాయశాఖ మాజీ కమిషనర్ గుమ్మళ్ల బలరామయ్య, పూడి మాజీ సర్పంచ్ సుగుణశీల ఆధ్వర్యంలో పూడి మెయిన్‌రోడ్డు నుంచి మొక్కలను నాటిన విషయం విదితమే. ఈనేపథ్యంలో బుధవారం మొక్కలను నాటే కార్యక్రమాన్ని గ్రామస్తులందరు చేయి చేయి కలిపి సంయుక్తంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. కార్యక్రమంలో జలగం బాలమురళీ, జలగంభాస్కర్‌నాయుడు, జలగంసుదాకర్ నాయు డు, జలగంచక్రినాయుడు, గుమ్మళ్ళరత్నయ్య నాయుడు, చెరుకుబాబునాయుడు, నరసింహనాయుడు, జలగంనరసింహనాయుడు, జలకంశంకర్‌నాయుడు, జలగంపురుషోత్తంనాయుడు, గుమ్మళ్ళస్వామినాయుడుపలువురుగ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాం..పవిత్రారెడ్డి

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

సమస్యలను పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఎన్నడూ ముందంజలో ఉంటుందని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చేమూరు గ్రామంలో స్మశానవాటికకు దారి సమస్య ఉందని గ్రామస్తులు ఎంఎల్‌ఏ కుమార్తె పవిత్రారెడ్డికి తెలియజేయడంతో అధికారులు, గ్రామస్తులతో కలసి దారి ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యను ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి దృష్టికి తెలియజేసి దారి ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం వైకాపా కార్యకర్తలు మునిరెడ్డి, మత్తయ్య పెంచలయ్య అనారోగ్యంతో ఉన్న విషయాన్ని తెలుసుకుని వారిని పరామర్శించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్నిఅందిస్తున్నారాలేదాఅన్నవిషయాన్నితెలుసుకునిరికార్డులనుపరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపిటిసి వేమాలయ్య, ఉపసర్పంచ్ వాసు, గురవారెడ్డి, గంగరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, విజయ్‌యాదవ్, చలపతి సుబ్రమణ్యం, వెంకటమునిరెడ్డి, తులసిరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పెంచలయ్య, రఘురామయ్య, అలంకారయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికను పరామర్శించిన జనసేన నాయకులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త
పట్టనంలోని కాసాగార్డెన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై వానరాలు దాడిచేసి తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. ఈనేపథ్యంలో బుధవారం పాఠశాలలో జరిగిన సంఘటనలు ఇకపై జరగకుండా చర్యలుతీసుకోవాలని ప్రిన్సిపల్‌ను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి కోరారు. వానరాల దాడిలో గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం విద్యార్థినులకు అందించే భోజనశాలను పరిశీలించి పరిశుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కంప్యూటర్ కుమార్, మహేష్, వంశి, చిరంజీవి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

జాతీయ విపత్తులపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నిండ్ర, అక్టోబర్ 19 ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా జాతీయ విపత్తులు జరిగినప్పుడు విద్యార్థులు తీసుకోవలసిన చర్యలపై అవగాహన సదస్సు జరిగింది. హార్ట్‌అటాక్ వచ్చిన వారికి సిపిఆర్ చెక్ చేయు సమయంలో తీసుకోవలసిన చర్యలు పల్స్, శ్వాస, కుడివైపున కూర్చోవటం, నేలపై పడుకొబెట్టుకొని చేయటం ఇవన్నీ ఆరు నిమిషాలలో చేయాలని, నీటిలో మునిగిన వారికి 30 నిమిషాలలో చేయవలసి వుంటుంది. చేపముళ్ళు తగులుకున్నప్పుడు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. భూకంపం వచ్చినప్పుడు ఇంటిలో వుండినప్పుడు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. గ్యాసును ఇంటిలో వాడేటప్పుడు ముందుస్తుగా సిలెండర్‌ను ఏవిధంగా చెక్కు చేసే విధానాన్ని తెలియపరిచినారు. ఈకార్యక్రమం నిండ్ర గ్రామ సర్పంచ్ వసంత బాబురెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. యంపిపి దీపాజ లంధర్‌రాజు, యంపిడిఓ వేణు, డిప్యూటి తహశీల్దారు నాగరాజు, వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్, యన్‌డిఆర్‌యఫ్ డియస్‌పి పవన్‌కుమార్, సిఐ దీపక్‌కుమారి, సిటిజిడి కానిస్టేబుల్ రమేష్, వాడ్‌కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, ప్రతాప్, చంద్రశేఖర్‌రాజు, ప్రకాష్, కోటీశ్వరరావు, మధు, సచివాలయం అధికారులు, విఆర్‌ఓలు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

తరళ్ శిక్షణతో విద్యార్థులకు అభ్యసన స్థాయిని పెంచాలి : ఎంఇఓ

నారాయణవనం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలోని ఎమ్మార్సీ భవనంలో గత మూడు రోజులుగా తరళ్(టీచింగ్ అట్ ది రైట్ లెవల్)పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంఇఓ కె భారతి బుధవారం పరిశీలించారు. ఈ శిక్షణలో 3.4,5 తరగతులకు చెందిన విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు నాలుగు రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నారు. అందులో మూడవరోజు ఎంఇఓ మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు పరచి విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్స్ మునికుమార్, శరవణన్, వి జయభారతి, షాలిని, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం.. వైసిపిని తరిమి కొడతాం!

-వైసిపి మంత్రులకు కిరణ్‌రాయల్ హెచ్చరిక
తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపే ప్రతిపక్షాలను, జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే ప్రజలను అక్రమ కేసులతో భయపెడుతున్న ఈ ప్రభుత్వాన్ని 2024లో తరిమికొడతామని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్ అన్నారు. బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో తమ జనసేన పార్టీ అధినేతపై జరిగిన దారుణంపై నిన్నటి రోజున మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు వచ్చి పవన్‌కళ్యాణ్‌కు సంఘీభావం తెలిపితే వైసిపి మంత్రులకు, నేతలకు ఉలుకెందుకని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఇచ్చే ప్యాకేజీలు తీసుకుని పవన్‌ను తిట్టే ప్యాకేజీ నాయకులు వైసిపిలోనే ఉన్నారన్నారు. వాళ్లు పవన్‌ను తిట్టకపోతే జగన్ ఇచ్చే ప్యాకేజీ రాదు కాబట్టే కుక్కల్లా మొరుగడమే వారి ఉద్యోగమని ఎద్దేవా చేశారు. తమ అధినేత రాజకీయ యుద్ధం చేస్తానని అన్నాడు తప్ప నీలా సంజన, సుకన్యలతో చేసే యుద్ధం కాదని అంబటి రాంబాబు గుర్తు పెట్టుకో వాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాపులందరూ అలాగే వైసిపి నాయకుల ఇంట్లో వారు సైతం పవన్‌కే ఓట్లేస్తారని జోస్యం చెప్పారు. 2024లో ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కలిసొచ్చే పార్టీలను కలుపుకుని ఎన్నికలకు వెళ్లి గెలిచి వైసిపిని గోదావరిలో కలపడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, నగర అధ్యక్షుడు రాజారెడ్డి, సుమన్ రాయల్, మునస్వామి, కీర్తన, తదితరులు పాల్గొన్నారు.

మృతులకు భానుప్రకాష్ నివాళి

పుత్తూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త :

మునిసిపాలిటీలోని చిన్నబ్బనాయుడు కండ్రిగ గ్రామంలో మృతులకు తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ బుధవారం నివాళి అర్పించారు. గ్రామంలో పరశురామా నాయుడు, కన్నయ్య మందడి మృతి చెందార

క్షుణ్ణంగా ఓటరు నమోదు క్లెయిములు పరిశీలన

- జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు నమోదు కింద అందిన క్లెయిములను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి డిఆర్ఓ రాజశేఖర్ జిడినెల్లూరు, చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల తహసిల్దార్లు, ఎంపిడిఓలు, ఎలక్షన్ డిటిలు, ఎంఇఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటరు నమోదు మొదటి దశ కార్యక్రమం నవంబర్ 7వ తేదీ వరకు వుందన్నారు. 2019 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పాసైన వారు పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరుగా నమోదుకు అర్హులన్నారు. అలాగే 2022 నవంబర్ 1 నాటికి డిగ్రీ పాసై మూడు సంవత్సరాలు పూర్తయి వుండాలన్నారు. దరఖాస్తు ఫారం-18తో పాటు డిగ్రీ సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీ గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి ఆఫీసర్‌తో వైరిఫైడ్ విత్ ఒరిజినల్ అండ్ ఫౌండ్ కరెక్ట్ అని రాయించాలన్నారు. ఆపై ఒరిజినల్ సర్టిఫికేట్లను ఓటరు నమోదు అధికారికి చూపించి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదుకు ఫారం-19 సమర్పించాలని 2016 నవంబర్ 1 నుండి 2022 అక్టోబర్ 31 వరకు గత ఆరు సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలు పని చేసిన హైస్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు కావడానికి అర్హులన్నారు. సర్వీసు సర్టిఫికేట్లను సంబంధిత ప్రిన్సిపల్, హెడ్మాస్టర్లు ధృవీకరించి సమర్పించాలన్నారు. దరఖాస్తు ఫారంలో అసెంబ్లీ నియోజకవర్గం ఓటరు లిస్టులో వున్న దరఖాస్తుదారుడి వివరాలను పొందుపరచాలన్నారు. అలాగే వ్యక్తిగత దరఖాస్తులను బల్క్‌గా తీసుకోరాదని, విద్యా సంస్థల నుండి వచ్చిన దరఖాస్తులను ఆ సంస్థ హెడ్మాస్టర్, ప్రిన్సిపల్ కవరింగ్ లెటర్‌తో బల్క్‌గా నమోదు చేసుకోవచ్చునన్నారు. అలాగే నవంబర్ 23వ తేదీ ఎలక్ట్రోరల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రకటించాల్సి వుందని తెలిపారు. అలాగే నవంబర్ 7వ తేదీలోపు అందే క్లెయిములను ఎప్పటికప్పుడు వెరిఫికేషన్‌కు పంపి వెరిఫికేషన్ ప్రక్రియ అనంతరం అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, పూతలపట్టు, జిడినెల్లూరు, చిత్తూరు నియోజకవర్గాల తహసిల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ మానవ హక్కుల ఉల్లంఘన

తిరుపతి (విద్య), అక్టోబర్ 19 ప్రభాతవార్త : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి తిరుపతి దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి రామరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి యాంటీ ర్యాగింగ్ చట్టంపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి దుశ్చర్యలకు పాల్పడి జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని చట్టాన్ని వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాలలో చేరిన విద్యార్థులు స్నేహభావంతో మెలగాలన్నారు. మహిళల భద్రత నిమిత్తమై రూపొందించిన దిశా ఆప్ పైన అవగాహన కల్పిస్తూ, విద్యార్థినులందరూ విధిగా ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని దీని ద్వారా ఆపద సమయంలో పోలీసులకు సమాచారం అందించి తక్షణ సహాయం పొందవచ్చని సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధిత మహిళకు రక్షణ కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ శారద, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రామకృష్ణ, ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం

తొట్టంబేడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త : ఎస్వీఏ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మూలించాని ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కెసి.రేణుకమ్మ, చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ ఉదయ లక్ష్మిల ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ సుధాకర్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. సుమారు 60మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సంచుల్లో వేసుకుంటూ శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి పరిసరాలు మరియు ఏపిఎస్ఆర్టీసి బస్టాండు చుట్టుపక్కల ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సంచుల్లో నింపుతూ అక్కడి నుంచి కళాశాల వరకు రెండు కిలోమీటర్లు దూరం రహదారికి ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. సుమారు 30కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను పురపాలక సంఘం వారికి అప్పగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.శైలజ, వి.శైలజ, రికార్డ్ అసిస్టెంట్ మనోహర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయం సాధించాలి : బొజ్జల కుటుంబం

శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : రాబోవు ఎన్నికల్లో ఏర్పేడుమండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం కల్పించి నవుడే నిజమైన జనం జాతర అని బొజ్జల బృందమ్మ, బొజ్జల సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం వారు మండలంలోని ముసలిపేడు గ్రామంలో నల్లగంగమ్మ అమ్మవారి జాతరకు హాజరయ్యారు. వారితో పాటు మండల తెలుగుదేశం నాయకకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికారు. వారు గ్రామ నాయకులు అంకయ్య, మనోహర్ నాయుడుల ఇళ్ళకు వెళ్ళీ తేనీటిని తీసుకున్నారు. నాడు పార్టీ వైభవానికి పార్టీ విజయానికి ఎంతో కట్టుబడి పని చేసారన్నారు. అలాంటి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట గోడలని బృందమ్మ వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి జనం బలం ఉందని ఏ కారణాల చేతనో 2019లో జనం మార్పు కోరుకున్నారని వివరించారు. గతం గురించి మాట్లాడుకోవటం కన్నా భవిష్యత్తు కార్యక్రమాల్ని రూపొందించుకొని అమలు చేయటం మంచిదన్నారు. కార్యకర్తలు జనం ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావటానికి వెనుకాడవద్దన్నారు. మీకు అండగా మేమున్నాము. ప్రజా సమస్యలపై స్పందిస్తే జనమే మనతో నడుస్తారని బృందమ్మ, సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మండల దేశం నాయకుడు ధనంజయులు నాయుడు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కు ఘన స్వాగతం

రేణిగుంట, అక్టోబరు 19 ప్రభాతవార్త: కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తిరుపతి జిల్లాలో పర్యటించనున్న కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ అఫైర్స్ శాఖ మంత్రి నిర్మల సీతారామన్ రేణిగుంట విమానాశ్రయానికి బుధవారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఆమెకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి, తిరుపతి జిల్లా జేసీడీ బాలాజీ, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శరిఈష, జీఎం యూనియన్ బ్యాంకు, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ నవనీత్‌కుమార్, ఏఎస్పీ సుప్రజ, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, ఎస్‌డీసీ శ్రీనివాసులు, ఆర్ఎం యూనియన్ బ్యాంక్ రామ్‌ప్రసాద్, ఎస్‌వో రాజశేఖర్, అసిస్టెంట్ కమాండెంట్ శుక్లా, రాజ్‌కిషోర్, డీఎస్పీ రామచంద్రయ్య, బీజేపీ నాయకులు కోలా ఆనంద్‌కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆమె కట్టుదిట్టమైన భద్రతను రోడ్డు మార్గంలో తిరుపతి బయలుదేరి వెళ్లారు.

దేవాదాయశాఖ మంత్రికి శివయ్య ప్రసాదాలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి వికె.సాగర్‌బాబు తాడేపల్లి గూడెంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడంతో పాటు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించి వేదపండితుల ఆశీర్వచనాలు అందించి శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించారు. ఆయనతోపాటు ఆలయాధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్

తిరుచానూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని బుధవారం రాత్రి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్ దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రికి టిటిడి జేఈఓ సదాభార్గవి ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శనానంతరం వేద మండపంలో వేదాశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆలయం వెలుపల బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపినాథ్‌రెడ్డి మంత్రికి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, జాయింట్ కలెక్టర్ బాలాజి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఏవిఎస్ఓ శైలేంద్రబాబు, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, బిజెపి నాయకులు గాలి పుష్పలత, సుబ్రహ్మణ్యంరెడ్డి, విజయ్‌కుమార్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోర్డు సభ్యుడు పోకల సహకారం

-పూర్తయిన వాహనాల పార్కింగ్ షెడ్డు

తిరుమల, అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకొండపై, తిరుపతిలో పలు చోట్ల విధులు నిర్వహించే టిటిడి ఉద్యోగులు, సిబ్బంది తమ వాహనాలను పార్కింగ్ చేసుకునే వీలుగా ప్రత్యేక పార్కింగ్ షెడ్డు అలిపిరి వద్ద సిద్ధమైంది. ఈ ప్రాంతంలో పార్కింగ్ షెడ్డు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గుర్తించిన బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ అలిపిరి వద్ద 60లక్షల అంచనాతో 700 ద్విచక్రవాహనాలు పార్కుచేసేలా షెడ్డు పూర్తయ్యింది . బుధవారం ఈ పనులను సభ్యుడు పోకల అశోక్‌కుమార్, ఎఇఓ రామలక్ష్మి ,వైసిపి నాయకుడు బండ్ల లక్ష్మీపతి పరిశీలించారు.

పచ్చని మొక్కతో కేంద్రమంత్రికి స్వాగతం

తిరుపతి, అక్టోబర్ 19ప్రభాతవార్త: కేంద్రమంత్రి హోదాలో బుధవారం సాయంత్రం తిరుపతికి వచ్చిన నిర్మలాసీతారామన్‌ను తిరుపతి బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. పచ్చనిమొక్క అందించి కేంద్ర ఆర్థికమంత్రికి బిజెపి నేతలు గుండాల గోపీనాథరెడ్డి, అక్కినపల్లి మునికృష్ణయ్య యాదవ్ స్వాగతం పలికారు. కేంద్రమంత్రితోబాటు నాయకులు తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

వీర జవాన్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయింపు

ఐరాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఉగ్రదాడిలో వీరమరణం పొందిన జవాన్ విగ్రహ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే స్థలం కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని రెడ్డివారిపల్లెకు చెందిన చీకల ప్రవీణ్ కుమార్‌రెడ్డి 2020 నవంబర్ 8న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో వీరమరణం పొందారు. ఈ వీర జవాన్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని గ్రామస్థులు, బంధువులు మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లె గ్రామానికి వెళ్ళిన స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబుకు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మండల రెవెన్యూ అధికారులతో చర్చించి అప్పటికప్పుడు విగ్రమ ఏర్పాటు స్థలం కేటాయించారు. గురువారం వీర జవాన్ చీకల ప్రవీన్‌కుమార్‌రెడ్డి విగ్రహ ఏర్పాటు కార్యక్రమం కప్రారంభం కానునున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

నూతన బస్సుసర్వీసు ప్రారంభించిన జిల్లా జడ్జీ

చిత్తూరురూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త: చిత్తూరు నుంచి బంగారుపాళ్యం, బండ్లదొడ్డి, వెలుతురు చేనుకు వెళ్లడానికి ప్రయాణీకుల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును బుధవారం ఉదయం 1డిపో కార్యాలయ ఆవరణలో జిల్లా జడ్జీ ఇ. భీమారావు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఐ.కరుణ కుమార్‌లతో కలసి ప్రారంభించారు. అన్ని మారు మూల ప్రాంతాలకు ఆర్టీసి యాజమాన్యం బస్సులు నడుపుతూ ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందజేస్తున్నారని, ఈ సౌకర్యాన్ని విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా రీజినల్ మేనేజరు టి. జితేంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ఎం.డి. ఇబ్రహీం, చిత్తూరు వన్‌డిపో మేనేజరు క్రిష్ణమూర్తి, జిల్లా పర్సనల్ ఆఫీసరు షాజాద్‌హాన్, డిపో అసిస్టెంట్ మేనేజర్ అమర్‌నాథ్, డిపోసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీతిరుపతి గంగమ్మ ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త : కుప్పం శ్రీ తిరుపతి గంగమాంబ ఆలయంలో బుధవారం రాష్ట్ర అటవీ, గనుల, విద్యుత్ శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయంలో బాలాలయ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో మంత్రి ఆలయంకు విచ్చేశారు. ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్ మంత్రికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, రెస్కో ఛైర్మన్ జిఎస్ సెంథిల్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, మండల కన్వీనర్లు రామకృష్ణ, హెచ్ఎం మురుగేష్, ఎంపిపిలు వరలక్ష్మి, అశ్విని, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పత్రాల మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండదండగా ప్రభుత్వం : మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు, అక్టోబరు 19 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగనోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి పూర్తి అండదండలుంటాయని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రజానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ ఛైర్మన్ అలీం బాషాల అధ్వర్యంలో తనను కలసిన పుంగనూరు మైనార్టీ నాయకులతో ఆయన మాట్లాడారు. పట్టణంలో షాదీమహల్ నిర్మాణాలతో పాటూ అనేక కార్యక్రమాలకు తాము మద్దతుగా నిలిచామన్నారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ ఎన్నికైన అధ్యక్షుడు ఎంఎస్ సలీం, కార్యదర్శి ఎస్.ఇబ్రహీంలతో పాటూ కార్యవర్గాన్ని ఆయన శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షా, అజీజ్‌సాబ్, ఇస్మాయిల్, ఆరీఫుల్లా, జబీర్, జాఫర్, అప్పర్, మన్సూర్‌లతో పాటూ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ఐరాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. మంగళవారం మండలంలోని ఐరాల గ్రామ సచివాలయ పరిధిలోని ఐరాల, వైఎస్సార్ కాలనీ, రెడ్డివారిపల్లె, గొల్లపల్లె, పెద్ద గొల్లపల్లె తదితర గ్రామాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి గడప గడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతం మోహన్, ఎంపీడీఓ నిర్మలాదేవి, తహశీల్దార్ సుశీల, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి, కాణిపాకం వైస్ ఎంపీపీ నిత్య, నాయకులు చలపతిరెడ్డి, పూజారి మోహన్‌రెడ్డి, ధనచంద్రారెడ్డి, సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి, వేణుగోపాల్, రవిప్రసాద్, సర్పంచ్‌లు గుణపతిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మండల మీట్ అర్ధాంతరంగా వాయిదా

పెనుమూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటికి ఎంపిపి హేమలతారెడ్డి అర్ధాంతరంగా వాయిదా వేశారు. మండల పరిషత్ మీటింగ్ హాలులో ఎంపిపి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో వైస్ ఎంపీపిలు అరుణ, కోదండయ్య, ఎంపిడిఓ శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవిందరెడ్డిలు వేదికపై హాజరయ్యారు. ఈ సమావేశానికి డిప్యుటీ సిఎం నారాయణస్వామి హాజరు అవుతారని అందుకు తగ్గట్లు బందోబస్తు సైతం పోలీసులు ఏర్పాటు చేశారు. అయితే సమావేశం ప్రారంభించి వ్యవసాయ శాఖపై సమీక్ష సైతం నిర్వహించారు. అంతలో హఠాత్తుగా ఎంపిపి సమావేశంను వాయిదా వేస్తున్నామని సమావేశానికి సర్పంచ్‌లు, అధికారులు హాజరు కాలేదని వెళ్ళిపోయారు. కోరం వున్నప్పటికీ సమావేశంను ఎందుకు వాయిదా వేశారని ఎంపిడిఓను వివరణ కోరగా సమావేశంను ప్రారంభించడం, వాయిదా వేయడం అనేది ఎంపిపి పరిధిలోకి వస్తుందని సమాధానం ఇచ్చారు. అనంతరం డిప్యుటీ సిఎం నారాయణస్వామి సమావేశానికి హాజరై నామమాత్రంగా సమావేశంలో పాల్గొని తనకేమి పట్టనట్లు సమావేశం నుండి వెళ్ళపోయారు.

మంగళంలో బస్ షెల్టర్ ధ్వంసం దారుణం

-తొలగించిన చోటే బస్ షెల్టర్ పునరుద్ధరించాలి

-తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి డిమాండ్

తిరుపతిరూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మంగళంలో అధికార పార్టీ నాయకులు రాత్రికి రాత్రే బస్ షెల్టర్‌ను ధ్వంసం చేసి, వారి ఆరాచకాన్ని మరోసారి ప్రదర్శించారని తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. బస్ షెల్టర్‌ను తొలగించిన చోటే పునర్ నిర్మించాలని టిడిపి శ్రేణులతో కలిసి నిరసన తెలిపారు. తమకు చెందిన విలువైన భూములలో బస్ షెల్టర్ అడ్డంగా ఉందని

కష్ట కాలంలో టిడిపి... పూర్వ వైభవానికి ప్రణాళికలు

ఆత్మీయ కలయికలతో పార్టీ పటిష్టానికి బృందమ్మ చర్యలు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గడ్డు పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పార్టీకి పునాదులైన కార్యకర్తలు అసంతృప్తితో, భద్రత, రక్షణ లేక మౌన ముద్రలో ఉన్నారు. అధికార పార్టీ స్పీడ్‌తో పోలీసు కేసులతో పార్టీ మాట ఎత్తితేనే భయభ్రాంతులౌతున్నారు. సుమారు 35 సంవత్సరాల చరిత్ర కల్గిన నియోజకవర్గంలో తెలుగుదేశం కష్ట కాలాన్ని ఎదుర్కొంటుంది. అయితే ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన తెలుగుదేశం పార్టీని గట్టెక్కించటానికి, పూర్వ వైభవం తీసుకురావటానికి బొజ్జల కుటుంబం నడుం బిగించింది. తమదైన శైలిలో పార్టీ వర్గాల్లో భరోసా కల్పించుటకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : తెలుగుదేశం కంచుకోట శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆ పార్టీ ఎప్పుడూ ఊహించని రీతిలో 2019 ఎన్నికల్లో వైకాపా నాయకుడు సుమారు 39వేల ఓట్ల మెజారిటితో గెలుపొందారు. అప్పటి వరకు సుమారు 35 సంవత్సరాల పాటు నియోజకవర్గాన్ని పరిపాలించిన దేశం నాయకుని తనయునికి గట్టి షాక్ ఇచ్చారు. గెలిచిన తరువాత వైకాపా నాయకుడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ తనకంటూ బలమైన వర్గాన్ని సృష్టించుకున్నారు. తెలుగుదేశం పార్టీ పునాదులు బీటలు వారేటట్లు చేసారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో బొజ్జల కుటుంబానికే టిక్కెట్లు అని పార్టీ అధినేత ప్రకటించారు. అయితే మూడేళ్ళుగా నియోజకవర్గంలో అందుబాటులో లేనందువల్ల పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తిన్నాయి. అభద్రతా భావంతో, పార్టీని నమ్ముకుంటే తమ కుటుంబాలకు ఏదైనా జరిగితే ఆదుకునే దిక్కు ఎవరనే భావం కార్యకర్తల్లో చోటు చేసుకుంది. పార్టీ అధికారంలో ఉన్నపుడు తామే పార్టీగా పదవులు, పనులు చేసుకున్న నాయకులు పార్టీ ఓటమి తరువాత పత్తాలేరు. పార్టీ అధికారంలో ఉన్నపుడు కొన్ని పనులు చేసిన వారు తమ బిల్లుల కోసం అధికార పార్టీ నీడలోకి చేరుకున్నారు. వారు పార్టీకి గుడ్‌బై చెబుతుంటే ప్రతిపక్ష నాయకులు 'తామే ఆ పార్టీలకి వలసలు పంపాము, వారు మా కోవర్టులు అని సమర్థించుకున్నట్లు సమాచారం.

పార్టీకి తీరని నష్టం కష్టం:

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్ర నియోజకవర్గమైన శ్రీకాళహస్తిలో 1983లో ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి ననుంచి ప్రజలు ఆ పార్టీకి మద్దతుగా ఉన్నారు. ఐదు సార్లు బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి పట్టం కట్టారు. అయితే 2014లో పార్టీ గెలిచిన తరువాత గోపాలకృష్ణారెడ్డి ఆరోగ్యం మందగించటంతో పరిపాలన ఆయన సతీమణి, కుమారుని చేతుల్లోకి వెళ్ళింది. అప్పటిలో వారు కొందరిని తమ కుటుంబసభ్యుల కన్నా అధికంగా భావించారు. అంతేకాక వారి సూచనలమేరకే పార్టీని నడిపించారు. దాంతో కొందరిలో అసంతృప్తి చోటు చేసుకుంది. 2019లో పార్టీ ఘోర పరాజయం పొందింది. పార్టీ తప్పిదాలను ప్రశ్నించే పిఆర్‌మోహన్ చనిపోయారు, అలాగే పార్టిని, బొజ్జల కుటుంబానికి వెన్ను దన్నుగా ఉంటూ పార్టీలో సమన్వయం చేయగల్గిన పోతుగుంట గురవయ్యనాయుడు ఆకాల మరణం చెందారు. అలాగే ఏర్పేడు మండలంలో పార్టీకి మూల స్థంభాలుగా ఉన్న నాయకులు మృతి చెందారు. ఇక పార్టీని విజయపథంలో నడిపించిన మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందారు. ఆయన స్థానికంగా లేనపుడు పార్టిని, కార్యకర్తలను విజయపథంలో నడిపించిన ఆయన సొదరుడు ఆకాల మృతి చెందారు. దీనికి తోడు అధికార పార్టీ స్పీడ్ ముందు దేశం కార్యకర్తలు నిలవలేని స్థితి చోటు చేసుకుంది.

పార్టీ పూర్వ వైభవానికి కృషి:

రాబోవు ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనూ, రాష్ట్రంలో జీవన్మరణ సమస్య. ఈ ఎన్నికల్లో పార్టీ గెలవకుంటే ఇక తెలుగుదేశం పార్టీకి అవకాశమే లేదనే అభిప్రాయం ఆపార్టీ కార్యకర్తల్లోనే ఉంది. పార్టీని పూర్వ వ